రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఆకట్టుకుంటున్న లంబోదరుడి రూపం

**-చంద్రయాన్ -3 ఆకారంలో మండపం**



అప్పరెడ్డిగూడలో చంద్రయాన్ -3 ఆకారంలో ఆకట్టుకుంటున్న గణేష్ మండపం

**నందిగామ సెప్టెంబర్22,ప్రభాతవార్త :** వినాయకుడి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.మండపాల వద్ద చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ కొలాటాలు,మహిళలు బోడ్డెమ్మలు,బతుకమ్మ ఆటలు ఆడుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నందిగామ మండలం అప్పరెడ్డి గూడ గ్రా మంలో యువకులు నెలకొల్పిన చంద్రయాన్-3 ఆకా రంలో తీర్చిదిద్దిన మండపం చూపరులను ఆకట్టుకుంటుంది.

## గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

**- శోభాయమానంగా గణనాథుల శోభయాత్ర**


నిమజ్జనానికి తరులుతున్న గణపయ్య


గణనాథులకు స్వాగతం పలుకుతున్న మంత్రి, ఎమ్మెల్యే


వినాయకుని ముందు నృత్యాలు చేస్తున్న మహిళలు, భక్తులు.

**తాండూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** ఐదు రోజులపాటు పూజలందుకున్న గణనాథులకు తాండూరులో ఘనంగా వీడ్కోలు పలికారు. గణపయ్యా.. సెలవిక అంటూ శుక్రవారం ఘనంగా నిమజ్జనం చేశారు. విగ్రహాల ఊరేగింపు శోభాయమానంగా కొనసాగింది. మధ్యాహ్నం నుంచే విగ్రహాలను ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాలలో ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. సాయంత్రం ఒక్కసారే భారీగా విగ్రహాలు తరలిరావడంతో అక్కడక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విగ్రహాలను పలు వాహనాల్లో తరలిస్తూ వాటి ముందు యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. యోగ్‌చాప్, చిరుతల భజన, సన్నాయి వాయిద్యాలు, డప్పు వాయిద్యాల మధ్య ఊరెగింపు కోలాహలంగా సాగింది. పట్టణంలోని భద్రేశ్వర చౌక్ దగ్గర వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, మైన్స్ భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదపటేల్ పాల్గొని గణనాథులకు స్వాగతం పలికారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, ఉత్సవ సమితి అద్యక్షురాలు, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, వివిధ పార్టీల మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గోన్నారు. తాండూరులోని నలు మూలల నుంచి వినాయకులను నిమజ్జనం చేసేందుకు శోభయాత్రగా తరలించారు. గంజ్ నుంచి మర్రిచెట్టు కూడలి, గాంధీచౌక్ మీదుగా భద్రేశ్వర చౌక్ దగ్గరకు చేరుకున్న వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శోభయాత్రను తిలకించేందుకు వివిద ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

### భారీ పోలీసు బందోబస్తు

నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పర్యవేక్షణలో సుమారు 350మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్‌తో పాటు 6మంది డిఎస్పీలు, 14మంది సిఐలు, 22మంది ఎస్‌ఐలు, మిగతా హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా పోలీసులు బందోబస్తులో పాల్గోన్నారు. అదేవిదంగా నిమజ్జన మార్గాలలో అడుగడుగునా సిసి కెమరాలతో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ప్రతి వినాయకుని దగ్గర మఫ్టీలో పోలీసులు వీడియో కెమరాలతో చిత్రికరించారు.

తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్, పట్టణ, రూరల్ సిఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఉత్సవాలలో ఎలాంటి గోడవలు, తారతమ్యాలు లేకుండా శాంతి యుతంగా వేడుకలు జరుపుకునేలా గట్టి బందోబస్తు చేపట్టారు.

## విమానాశ్రయాన్ని సందర్శించిన సఫాయి కర్మచారి కమిషన్ వైస్ చైర్మన్ అంజన పన్వర్



**శంషాబాద్ సెప్టెంబర్22,ప్రభాతవార్త :** హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ జాతీయ సపాయి కర్మచారి కమిషన్ వైస్ చైర్మన్ అంజన పన్వర్ శుక్రవారం సందర్శించారు.ఆమెకు హైదరాబాద్ ఎయిర్‌పోర్టు ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు.పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.వారి పని పరిస్థితులను తెలుసుకోవడమే ఆమె పర్యటన ఉద్దేశం.ఎజెండాలో భాగంగా సఫాయి కర్మచారులను నిర్వహించే ఏజెన్సిలతో ఆమె చర్చించారు. విమానాశ్రయంలో పని పరిస్థితులపై కార్మికులు బాహాటంగానే సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యాలయం విమానాశ్రయంలో భద్రత,లైంగిక వేధింపులు,ఆరోగ్యం,పరిశుభ్రత గురించి కార్మికులకు తరచుగా అవగాహన సెషన్లు నిర్వహించాలని ఆమె సూచించారు.

## తంగళ్లపల్లిలో సంపూర్ణ మద్య నిషేదం

**- ఆమోదించిన గ్రామసభ**


గ్రామసభలో తీర్మాణం చేసుకుంటున్న గ్రామస్థులు, నాయకులు

**కొందుర్గు, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :** మద్యం ఒరి నుంచి ప్రజలను కాపాడేందుకు గ్రామంలో సంపూర్ణ మద్య నిషేదం ప్రకటించినట్లు మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామ సర్పంచి కుమ్మరి బాల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేకంగా గ్రామ సభ ఏర్పాటు చేసుకొని గ్రామస్థులందరూ వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేయటంతో సంపూర్ణ మద్య నిషేదం తీర్మాణాని ప్రవేశపెట్టగా అందరూ మద్దతు తెలిపారని, దాంతో ఇక నుంచి గ్రామంలోని కిరాణం దుకాణాలల్లో హోటళ్లలో గాని మద్యం విక్రయించరాదని తీర్మాణం చేసినట్లు సర్పంచి వివరించారు. ఈ గ్రామ సభలో మాజీ సర్పంచి ఎదిరా రామకృష్ణా, ఉప సర్పంచి నర్సింలుగౌడ్, వివిధ పార్టీల నాయకులు పస్పుల శేఖర్, వెంకటేష్‌యాదవ్, తిమ్మరి సతీష్‌కుమార్, పంచాయతీ సభ్యులు గ్రామస్థులు పాల్గోన్నారు.

**నిషేదం పట్ల హర్షం :** సంపూర్ణ మద్య నిషేదం చేస్తూ గ్రామసభ తీర్మాణం చేయటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఎవ్వరూ మద్యం అమ్మిన జరిమానా విధించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ లోకల్ అభ్యర్థులకే ఇవ్వాలి


ఢిల్లీలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసిన చేవెళ్ల నియోజకవర్గం నాయకులు

**షాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల టికెట్ లోకల్ అభ్యర్థులకే ఇవ్వాలని టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యుడు భీం భరత్ తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎన్నికల కమిటీ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వంశీచందర్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కలను కలిసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికులకే అవకాశం ఇవ్వాలని, ఇతర ప్రాంత వ్యక్తులకు అవకాశం ఇవ్వొద్దని టీపీసీసీ పెద్దలకు తెలియజేసినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో సమన్వయ కమిటీ చైర్మెన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, సున్నపు వసంతం, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, బి బ్లాక్ ప్రెసిడెంట్ పోలీస్ మధుసూదన్‌రెడ్డి, నవాబుపేట్ మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, చేవెళ్ల సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచులు సంఘం అధ్యక్షులు మధుసూదన్‌గుప్తా తదితరులు ఉన్నారు.

## జిల్లా వాప్తంగా అధికారులు సాధారణ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి


హోళీ మేరీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**కీసర, సెప్టెంబరు22,ప్రభాతవార్త:** మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా సాదారణ ఎన్నికలకు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు.శుక్రవారం బోగారం గ్రామంలోని హోళీ మేరీ ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లాకు చెందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఈఆర్‌ఓలు),రిటర్నింగ్ అధికారులు 16 మంది జిల్లా నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబందించి అధికారులందరూ సిద్దంగా ఉండాలని సూచించారు.అలాగే ఎన్నికల కమీషన్ సూచించిన అధికారులందరూ సిద్దంగా ఉండాలని సూచించారు.అలాగే ఎన్నికల కమీషన్ సూచించిన నిబందనలకు పకడ్బందిగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం అధికారులు ఎన్నికలకు సంబందించి ఎంత సంసిద్దంగా ఉన్నారనే వివరాలను తెలుసుకున్నారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ సంబందించి ఆదేశాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని సమావేశంలో వివరించారు.జిల్లాలోని ఎన్నికల కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు,సలహలు ఇచ్చారు.జిల్లాలోని ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఎన్నికలు సంబందించి జరిగే తదిపరి సమీక్షా సమావేశాన్ని త్వరలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి అధికారులందరూ సమగ్ర సమాచారం పూర్తి వివరాలతో హాజరు కావాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,అభిషేక్ అగస్త్య,జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ,ఏసీఎల్‌ఏ సైదులు,కీసర,మల్కాజిగిరి ఆర్‌డిఓలు రాజేష్‌కుమార్,శ్యాం ప్రకాష్,రిటర్నింగ్ అధికారి రవి కిరణ్,ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** చందుపట్లగూడ విద్యుత్ ఫీడర్‌లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఐదు గంటల పాటు కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఇ సతీష్‌కుమార్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని చందుపట్లగూడ 11 కేవీ ఫీడర్ పరిధిలో కరెంట్ తీగల లైన్ల కింద చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపడుతున్న కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. చందుపట్లగూడ, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ గ్రామాల్లో ఐదు గంటల పాటు కరెంట్ ఉండదని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని వారు కోరారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**- రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ హరీష్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**


నియోజకవర్గంలోని భూసమస్యలపై జిల్లా కలెక్టర్ హరీష్,రెవెన్యూ అధికారులతో చర్చిస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కాడానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు.వివిధ గ్రామలల్లో ఉన్న భూసమస్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమగ్రంగా చర్చించారు.గంతంలో పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి పాహణీలల్లో నమోదై భూమిని సాగు చేసుకుంటున్న వారిని గుర్తించి వారికి తగు న్యాయం చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా కలెక్టర్‌కు విన్నవించారు.ఇబ్రహీంపట్నం భాగాయత్ సైదాబాద్ కంచలో వివిధ రక్షణరంగ సంస్థలకు కేటాయించిన భూమిపోగా మిగిలిన వారికి ధరణి ద్వార పాసుపుస్తకాలు అందజేయాలని కలెక్టర్‌కు నివేదించగా సమగ్రనివేదిక పంపాలని ఆర్డిఓ అనంతరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు.దండుమైలారం,అఫిజ్‌పూర్‌కు 230ఏకరాల పోలం పట్టాభూమి రైతులకు కొత్త పాసుపుస్తకాలు అందజేయాలని కోరారు.నాగన్‌పల్లి రమోజి ఫిలింసిటి ప్లాట్ల భూమిని బయట తీసుకొని సర్టిఫికేట్లు కలిగినవారందరికి న్యాయం జరిగేల చర్యలు చేపట్టాలని సూచించారు.కోయడ పిల్లిగుట్ట భూమి,బాటసింగారం లాజిస్టిక్ పార్కు రైతుల ప్లాట్లు,నివాస స్థలాలకు భూములు గుర్తింపు,ఖాగజ్‌గట్,ఆరుట్ల,శేరిగూడ భూవిస్తీర్ణం హెచ్చుతగ్గులు సమస్యలను ప్రత్యేక అధికారుల నివేదికల ద్వార పరిష్కరించాలని నిర్ణయించారు.మల్కీజ్‌గూడ రైతుల భూసమస్య కొలిక్కివచ్చిందని,కలెక్టర్ కార్యాలయం ద్వార సిసిఎల్ఎకి సమగ్రనివేదిక పంపించామని త్వరలోనే పరిష్కారం అవుతుందని కలెక్టర్ ఎమ్మెల్యేకు వివరించారు.గతంలో కొన్ని గ్రామలల్లో ప్రజలను మభ్యపెట్టడానికి నివాస స్థలాల సర్టిఫికేట్లు ఇచ్చారు కాని వారికి ప్లాట్లు కేటాయించలేదని వారికి న్యాయం జరిగేల చూడాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా కొరారు.ఖాగజ్‌గట్‌కు చెందిన అసైన్డ్ రైతులకు కొత్త పాసుపుస్తకాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. భూదాన్‌భూములుగా కొత్తగా వెలుగులోకి వచ్చిన వాటిపై సమగ్రనివేదిక ప్రభుత్వానికి పంపి రైతులకు మేలు జరిగేల చర్యలు చేపట్టాలని వివరించారు.ధరణి సంబంధిత సమస్యలు రైతులు నేరుగా ఆర్డిఓ,తహశీల్దార్‌కు వివరించాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో ఆర్డిఓ అనంతరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,తహశీల్దార్లు అన్వర్,శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్, రవీంద్రదత్తు, వెంకటేశ్వర్లు,సర్వేయర్లు,ఎంపిపి కృపేష్,మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఆకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు ముసాయిదా జాబితా పారదర్శకంగా రూపొందించాలి

**-ఎలక్ట్రోల్ పరిశీలకులు విజయేంద్ర బోయి**


సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్ట్రోల్ పరిశీలకులు విజయేంద్రబోయి

**వికారాబాద్,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఓటరు ముసాయిదా జాబితా పారదర్శకంగా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, ఎలక్ట్రోల్ పరిశీలకులు విజయేంద్ర బోయి అన్నారు. రాబోయే ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రా, ఓటర్ జాబితాల పరిశీలన తో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ లతో కలిసి ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో వంద శాతం ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమన్నారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకొని ఓటరుగా నమోదు చేసుకోని వారిని గుర్తించి నమోదు అయ్యేలా చూడాలని ఆమె తెలిపారు. నియోజకవర్గాల వారిగా ఓటరు జాబితాలు అందించడం జరుగుతుందని, వాటిలో మార్పులు చేర్పులు ఉంటే అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. అత్యధికంగా ఓటర్ నమోదు చేసిన జిల్లాగా ఆదర్శంగా నిలవాలని రాజకీయ ప్రతినిధులకు సూచించారు. జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టిన జిల్లా యంత్రాంగం కృషి అభినందనీయమని ఆమె అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత పెద్ద మొత్తంలో ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు కృషి చేయాలని ఆమె అన్నారు. మహిళా ఓటర్ల సంఖ్యను ఇంకా పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా 90 సంవత్సరాలు నిండిన ఓటర్లు, ట్రాన్స్ జెండర్ల ఓటర్ల వివరాలపై అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న, మరణించిన, తొలగించిన, పిడబ్ల్యుడి ఓటర్ల జాబితా లను స్వయంగా పరిశీలించారు. ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో రూపొందించిన లఘు చిత్రం, ఓటరు నమోదు ప్రక్రియ పై చేపట్టిన వివిధ కార్యక్రమాల ఫోటోల క్లిప్పింగ్ లను తిలకించి జిల్లా యంత్రాంగం పని తీరుకు ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్ ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాసరావు, డిటిడబ్ల్యూఓ కోటాజి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన స్థానికులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లను ఇవ్వాలి


మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్.

**మహేశ్వరం, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :** అర్హులైన స్థానికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వకుండా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇక్కడి ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో ఐకాస కమిటీ ఏర్పాటు చేసి స్థానికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వాలని పిలుపునివ్వడంతో ప్రజలు సంపూర్ణ బంద్‌ను పాటించారు. స్వచ్ఛందంగా మహేశ్వరం మండల కేంద్రంలో దుకాణాలను వ్యాపార సముదాయాలను బంద్ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో పేద, బడుగు, బలహీనవర్గాల అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నారని ముందు ఇక్కడున్న వారికి ఇచ్చిన తర్వాత పక్క గ్రామం ఆ తర్వాత మండలం, నియోజకవర్గం పూర్తి అయిన తర్వాత మిగిలిన వాటిని ఎవరికిచ్చిన తమకు ఏమి అభ్యంతరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్యగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అయిల యాదయ్యగౌడన, నాయకులు మాధవాచారి, పంతునాయక్, ముత్యం, టి.యాదీప్, జి.యాదయ్య, వనంపల్లి శ్రవణ్, అల్లే కుమార్, దుసకంటి రవీందర్, దుసకంటి గణేష్, పొల్కం మహేందర్, కాకి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.43 కోట్లతో అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం

**-ప్రతివార్డుకు రూ.10 లక్షలు కేటాయింపు: చైర్‌పర్సన్**


మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ సాబేర్‌అలీ, పాల్గొన్న చైర్‌పర్సన్ పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం సాధారణ సమావేశం శుక్రవారం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ప్రజాసమస్యలపై అధికారులు, పాలకవర్గ సభ్యులు చర్చించి అవసరమైన అభివృద్ధి పనులకు తీర్మాణం చేశారు. రూ.3.43 కోట్ల రుపాయలతో చేపట్టనున్న పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణం ఆమోదించింది. మున్సిపల్ కమీషనర్ సాబేర్‌అలీ తీర్మాణాల విధివిధానాలు, పన్నుల వసూలు పర్యవేక్షణ, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సమావేశంలో తెలియజేశారు. మున్సిపల్‌లోని 18 వార్డులకు గాను ప్రతివార్డుకు రూ.10 లక్షల చొప్పున కేటాయించి సిమెంట్‌రోడ్లు, భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలో విద్యుత్ త్రీఫేస్ లైన్ ఏర్పాటుకు రూ.50 లక్షలు, రోడ్ల మరమ్మత్తులకు రూ.10 లక్షలు, వినాయక నిమజ్జన ఏర్పాట్లకు రూ.12 లక్షలు, భూగర్భడ్రైనేజీ మరమ్మత్తులకు రూ.20 లక్షలు, బోర్‌మోటార్ల మరమ్మత్తు, బోర్‌బావి తవ్వకాలకు రూ.30 లక్షలు, సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.20 లక్షలు, ఇతర పనుల కోసం మరో రూ.21 లక్షల కేటాయించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించి కాలనీల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేష్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, ఎస్‌కె.శౌకత్‌మియా, పల్లె అరుణ , బొట్టు అరుణ, ఏఈ నరేశ్‌కుమార్, ఆర్‌ఐ వెంకటేశ్వర్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మారుతీ, సన్నీ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్‌లో గత రెండు సంవత్సరాలుగా ప్రజల నుంచి వసూలు చేసిన ఇంటిపన్నుల డబ్బులను బిల్‌కలెక్టర్ హేమంత్‌కుమార్ స్వాహ చేసి పారిపోగా సీడీఎంఏ చర్యలతో బాధ్యులైన అధికారుల ద్వారా రూ.3,13,03,082లు రికవరీ చేసి మున్సిపల్‌ఖాతాలో జమ చేయడంతో అభివృద్ధి పనులు చేయడానికి ఆర్థిక వనరులు సమకూరినట్లయ్యింది.

## తాండూరులో రెచ్చిపోయిన దొంగలు

**- గ్రీన్‌సిటీ కాలనీలో రెండు ఇళ్లలో చోరీ**

**తాండూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో మరోసారి దొంగలు రెచ్చిపోయారు. పట్టణంలోని గ్రీన్ సిటీ కాలనీలో రెండు ఇళ్లలో చోరీకా పాల్పడ్డారు. తాళం వేసిన ఇళ్లలో చోరీకి తెగబడ్డారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణం గ్రీన్‌సిటీ కాలనీలో నివాసముంటున్న చెర్చ్ పాస్టర్ లక్ష్మణ్‌పాల్ ఆయన భార్య అనారోగ్యంతో ఉండటంతో ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చోరబడి బీరువా తాళం ద్వంసం చేశారు. బీరువాలో ఉన్న రూ. 15వేల నగదు అపహారించారు. అదేకానీలో నివాసముంటున్న విఠల్ అనే వ్యక్తి ఇంట్లోకి చోరబడిన దొంగలు అక్కడ ఏమీ దొరక్క పోవడంతో వస్తువులను చిందరవందరగా పడేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం ఉదయం దొంగతనం జరిగిని ఇళ్లను పరిశీలించారు. బాధితుడు పాస్టర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మీడియాకు తెలిపారు.


ఇంట్లో చిందర వందరగా పడిఉన్న వస్తువులు.

## నాగారం మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేస్తా



నాగారం మున్సిపాలిటీ 14వ వార్డులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,సెప్టెంబరు22,ప్రభాతవార్త:**
నాగారం మున్సిపాలిటీని దశల వారిగా అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో రామక్రిష్ణనగర్ కాలనీలో మున్సిపల్ సాదారణ నిదులు 6 లక్షలతో వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోనే మున్సిపాలిటీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడానికి కౌన్సిలర్లు సహకరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం ఇళ్లు లేని పేదలకు వరం



గృహలక్ష్మీ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు పత్రాలను అందజస్తున్న కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి

**కీసర,సెప్టెంబరు22,ప్రభాతవార్త:**
గృహలక్ష్మీ పథకం ఇళ్లు లేని నిరుపేదలకు వరంలాంటిదని నాగారం మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.శుక్రవారం 5 మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ అర్హత పత్రములను అందజేశారుఈ సందర్బంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం కింద ఖాళీ స్థలం,ప్లాట్ ఉన్న వారికి రూపాయలు 3 లక్షల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు.గృహలక్ష్మీ పథకం కింద ఉత్తర్వులు రాని వారు ఎలాంటి నిరాశకు గురి కావద్దని ఎవరూ బాధపడకూడదని సొంత ప్లాట్,ఖాళీ ప్రదేశం ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి 3 లక్షల రూపాయల చొప్పున ఇప్పించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఆది షఫీ,15వ వార్డు అధ్యక్షులు రాపోలు ప్రవీణ్,ఈస్ట్ గాంధీ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి,జనరల్ సెక్రటరీ వంకోజు శ్రావణ్ కుమార్,సభ్యులు వెంకటరమణయ్య,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీని మంత్రి సొంత నిధులతో అభివృద్ధి చేస్తా

**కీసర,సెప్టెంబరు22,ప్రభాతవార్త:**
దమ్మాయిగూడ మున్సిపాలిటీని మంత్రి తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో మంత్రి చామకూర మల్లారెడ్డి సొంత నిధులు 20 లక్షలతో వేసి సీసీ రోడ్డును పర్యవేక్షించారు.ఈ సందర్బంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు నాణ్యతగా వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకంతో పనిచేయాలన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అన్నారు.దశల వారిగా అన్ని వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు అధ్యక్షులు ఎస్కే బాకర్,ప్రధాన కార్యదర్శి ధనలకోట శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణ సౌకర్యం కల్పించండి



అంకిరెడ్డిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేస్తున్న ఉపసర్పంచ్ కొల్మూరి మహేష్

**కీసర,సెప్టెంబరు22,ప్రభాతవార్త:**
మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి ఉదయం 7 గంటలకు రవాణ సౌకర్యం కల్పించాలని శుక్రవారం ఉపసర్పంచ్ కొల్మూరి మహేష్ కుషాయిగూడ డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ అంకిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలు,విద్యార్థులు,ఉద్యోగస్తులు వృత్తి రిత్యా ఉదయం 7 గంలకు అంకిరెడ్డిపల్లి గ్రామం నుండి చౌరస్తా వరకు రవాణ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కొందరు ద్వి చక్ర వాహనంపై,మరికొందరు నడుచుకుంటూ వెల్లడం జరుగుతుందని అన్నారు.కావున ఉదయం 7 గంటలకు బస్సును వేయాలని మేనేజర్‌ని వినతి పత్రం ఇవ్వగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ జిల్లా బిజెపి కార్యదర్శి కొల్మూరి నాగేష్,గ్రామస్తులు కొల్మూరి శివ, పండుగ శ్రీకాంత్,మల్లేష్,ఇస్తారి,శంకర్,పులి రమేష్ పాల్గొన్నారు.

### శివ పార్వతి తనయున్ని భక్తిశ్రద్ధలతో కొలవాలి

**కీసర,సెప్టెంబరు22,ప్రభాతవార్త:**
శివ పార్వతుల తనయున్ని భక్తి శ్రద్దలతో కొలవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిదిలోని సత్యనారాయణ కాలనీలో గణపతిని దర్శించుకుని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### నేడు బండవెల్కిచర్లకు రామ్మోహన్‌రెడ్డి రాక

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు**

**కుల్కచర్ల సెప్టెంబర్22,ప్రభాతవార్త :** పరిగి మాజి ఎమ్మెల్యే డిసిసి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి బండవెల్కిచర్లకు రానున్నారని యనటడల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు తెలిపారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల గ్రామంలో సోనియాగాంది ఇచ్చిన ఆరు గ్యారంటి పథకాలను ప్రజలకు చేరవేర్చేందుకు ఊరూరా సోనియా ఆరు గ్యారంటి పథకాలు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమయంలో ఏది ఇవ్వాలో కేవలం అమ్మ సోనియాకే తెలుసని ఆమె ప్రియ శిశ్యుడుగా మాజి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పరిగి ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

### చెరువులో పడి వ్యక్తి మృతి

**చౌడాపూర్ సెప్టెంబర్22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన చిట్యాల చెన్నయ్య స్నానానికి వెళ్లి చెరువులో పడి మృతి చెందాడు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం....చెన్నయ్యకు మూర్చ వ్యాధి ఉందని స్నానానికి వెళ్లి మృత్యువాత పడ్డాడని తెలిపారు.ఈ విషయంపై కేసు నమోదు చేశామని ఎస్సై పురుషోత్తం తెలిపారు.

# గ్యారంటి పథకాలతో ప్రజలను మేల్కొలుపుతాము : వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ పార్టీ విజయబేరి సభ ద్వారా తెలంగాణ ప్రధాత సోనియామ్మ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని మేల్కొలుపుతామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాయలం ఆవరణలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రధాత సోనియమ్మ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ఆరు భృహత్తరమైన పథకాలను ప్రకటించిందని, తద్వార రాష్ట్రంలోని మహిళలకు, బీద ప్రజలకు ఎంతో మేలు జరగనుందని ఆయన పేర్కొన్నారు. సోనియమ్మ ప్రకటించిన గ్యారంటీ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా ప్రతి ఇంటికి వెళ్లి ఈ పథకాల గురించి వివరిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఏ విధంగా ప్రజలను మోసం చేస్తుందో వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో తెలియజేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన హెచ్చరించారు. అమలు సాధ్యం కాదని హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని ఆయన మండి పడ్డారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన పథకాలే నేటికి ప్రజలకు అందుతున్నాయన్నారు. 500 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధివిధానాలపై చర్చించుకున్నామని, వచ్చే 25వ తేదిన నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకుల సమన్వయంతో ముందుకు వెళ్తామని ఆయన



విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ గ్యారంటీ పథకాల వివరాలను ప్రదర్శిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

అన్నారు. విజయబేరి సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియగాంధీ, రాహుల్ గాంధీ సూచించిన అంశాలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజలకు తెలియజేస్తామని ఆయన అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు పూర్తి విశ్వాసం కోల్పోయారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, టీపీసీసీ సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, కార్మిక నాయకుడు రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, బ్లాక్‌కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలా?

**-సరైనా లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు విఫలం**
**-గ్రామసభల ద్వారనే గృహలక్ష్మి పథకం ఎంపిక చేయాలి**
**-సర్వసభ సమావేశంలో సభ్యుల డిమాండ్**





**మాడ్గుల, సెప్టెంబర్22,ప్రభాతవార్త:-**
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం సంక్షేమ పథకాలు దళితబంద్, బిసిబంద్, గృహలక్ష్మి వంటి పథకాలు నిరుపేదలకాకుండా బిఆర్ఎస్ కార్యకర్తలకు కేటాయింస్తున్నారి సుద్దపల్లి,బ్రాహ్మణపల్లి,ఆర్కపల్లి,కలకొండ సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు గౌడ్,పులికంటి లక్ష్మయ్య,ఏర్పుల జంగయ్య,గోర్రె రవిందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మాడ్గుల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పటు చేసిన సర్వసభ్య సమావేశం ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అజెండలోని అంశాలను ప్రతిశాఖ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు.ఈ సందర్భంలో సుద్దపల్లి,బ్రాహ్మణపల్లి,ఆర్కపల్లి సర్పంచ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు కాకుండ బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే వస్తునాయని అనడంతో కలకోండ ఎంపీటీసీ సభ్యులు ఏమిరెడ్డి



వాగ్వాదం చేస్తున్న నాయకులు

జైపాల్‌రెడ్డి కలిగిచుకుని లబ్ధిదారులను గుర్తించేది ప్రభుత్వ అధికారులు మాత్రమే బిఆర్ఎస్ నాయకులు కాదని అనడంతో నాయకుల మధ్య పెద్ద వాగ్వాదం చోటుచేసుకుంది.ఎంపీపీ పద్మారెడ్డి కలగజేసుకుని ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపికలో మండల స్థాయి ప్రజాపతినిధులను,అధికారులకు సంబంధం లేకుండనే ఎంపిక చేస్తున్నారన్నారు.ఇది సరైన పద్ధతి కదన్నారు.ఈ కార్యక్రమంలోడిఆర్‌డిఎ ఎపిడి జంగారెడ్డి,చక్రునాయక్,ఎంపిడిఓ రాఘవులు, తహశీల్దార్ నిరంజన్,ఎంపిటిసిలు తిర్పతమ్మ,సరిత, జ్యోతి,నారమ్మ, సర్పంచ్‌లు,వివిధశాఖల అధికారులు పాల్గోన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి

**-ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్**
**-రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు**



తూంకుంటలో రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేసిన ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, పలువురు నాయకులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**
ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు రాస్తారోకో చేసి నిరసనలు తెలియజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని రాజీవ్‌రహదారిన ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగ ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లుకు మోక్షం కల్గించినట్లుగానే పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి మాదిగల మీద ఎందుకు వవక్షలు అని అన్నారు. సామాజిక వివక్షత కొనసాగిస్తున్నారని విమర్శించారు. గత ముప్పై ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి మాదిగలకు సామాజిక న్యాయం కల్పించాలని కోరటం జరుగుతుందన్నారు. గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టకపోవటం దారుణమని ఆయన విమర్శించారు. ఈ విషయం మాదిగలను తీవ్రంగ కలతకు గురిచేసిందని అన్నారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండ పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎన్.వై.అశోక్ కేంద్ర ప్రభుత్వాన్నిడ డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్‌లు చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్రజాస్వామిక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని ఎన్.వై.అశోక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యపాల శ్రీనివాస్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్‌మాదిగ, మహేందర్‌మాదిగ, గద్దల రవిమాదిగ, బండారి సాయిమాదిగ, బంగలరిగల్ల నవీన్‌మాదిగ, పర్శరాంమాదిగ, నర్సింగ్‌రావుమాదిగ, తుడుం రమేశ్‌మాదిగ, సునీల్‌రిషి మాదిగ, బిర్రు సునీల్‌మాదిగ, సురారం మహేశ్‌మదిగ, ముత్యాలు మాదిగ, బాలుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్యాటగడ్డ కాలనీలో ఘనంగా అన్నదాన మహోత్సవం

**-పార్టీలకు అతీతంగా తరలివచ్చిన నాయకులు**



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**కుల్కచర్ల సెప్టెంబర్22, ప్రభాతవార్త :**
అన్నదానమే మహదానమని బిజెపి నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్యాటగడ్డ కాలని మైత్రి యువజన సంఘం ఆద్వర్యంలో కరణం సవితా ప్రహ్లాద్‌రావు వినాయక ఉత్సవాల్లో బాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మైత్రి యువజన సంఘం వినాయక మంటపంలోని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందరికి సరియైన సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వ్యాపారులకు లాభాలు చేకూర్చాలని వారు గణపతిని వేడుకున్నారు,అనంతరం అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్యగౌడ్,స్థానిక ఎంపిటిసి ఆనందం,పాత్రికేయుడు టెంట్‌హౌజ్ దాత గున్నె గణేష్,మైత్రి యువజన సంఘం సభ్యులు వేపూరి రాజు,గాదె వెంకటేష్,గాదె అంజనేయులు,ఊటుపల్లి మహిపాల్,చెన్నయ్య, గుడల వెంకటేష్,బూరకొండ వెంకటేష్,మడిగకాడి భగత్,బూరకొండ కేశవులు,చాపల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### నిమజ్జనానికి తరలిన వినాయకులు

కుల్కచర్ల మండల కేంద్రంలో పలు కాలనీలలో వెలిసిన వినాయకులను నిమజ్జనానికి తరలించారు.ప్యాటగడ్డలోని గుడల వెంకటేష్ వినాయకుడు,స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలోని గణణాదుడు అంగడి బజార్‌లోని మనుమాన్ కాలనీలోని పలు వినాయ కులను నిమజ్జనానికి తరలించారు.ఈసందర్భంగా పిల్లల ఆటపాటల హుషారు గ్రామస్థులను అలరించాయి.

### అంగన్‌వాడీల ముందస్తు అరెస్టు

**కొందుర్గు, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :** అంగన్‌వాడీల జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిలో భాగంగా మండలం నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు వెళ్లకుండా ముందస్తుగా యూనియన్ నాయకులైనా కె.యామిని, రజీయా బేగం, నాగమణి, భాగ్యమ్మలతో పాటు సీఐటీయూ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్‌లను ఉదయమే అరెస్టు చేసి స్టేషన్‌లో కూర్చోబెట్టారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల తరువాత వ్యక్తిగత పూచికత్తుపై వదిలిపెట్టారు.

## నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కొత్తూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన పాముల సత్తయ్య తన తమ్ముడు పాముల నర్సింలును అతని భార్య పాముల నర్సమ్మను రోజు తాగి వేధిస్తున్నాడనే కోపంతో రోకలి, రాళ్లతో కొట్టి చంపేసిందని మంగళవారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తుండగా శుక్రవారం ఉదయం 8:30గంటల సమయంలో పాముల నర్సమ్మ కొత్తూర్‌లో కల్లు దుకాణం వద్ద ఉందనే సమాచారంతో కొత్తూర్ ఇన్స్పెక్టర్ కె.శంకర్‌రెడ్డి తన సిబ్బంది, మహిళా పోలీస్ కానిస్టేబుల్‌తో కల్లు దుకాణం వద్దకు వెళిల పాముల నర్సమ్మను అదుపులోకి తీసుకుని ఇద్దరు మహిళా పంచులను పిలిపించి వారి ముందు పాముల నర్సమ్మను విచారించగా మూగవాడైన తన భర్త పాముల నర్సింలును 25ఏళ్ల క్రితం పెద్దల సమక్షంలో వివాహు చేసుకున్నానని వారి సంతానంలో అమ్మాయికి వివాహం జరగగా అబ్బాయి 6ఏళ్ల క్రితం పురుగుల మందు తాగి చనిపోయాడు. భర్త మూడవాడు కావడం వలన పెళ్లి జరిగినప్పటి నుండి భార్యభర్తలు ఇద్దరు గొడవపడుతుండేవాడు. గత నెల రోజుల క్రితం మహిళా సంఘంలో తనకు రెండు లక్షల లోన్ రావడంతో అందులో నుండి తన భర్త బైక్ ఇప్పించుకుని అడగగా తన దానికి ఒప్పుకోకుండా ఆ డబ్బులతో బంగారం కొనడం జరిగింది. అప్పటి నుండి భార్యభర్తలు ఇద్దరు మద్య గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 19న కూడా ఇద్దరు భార్యభర్తలు తాగిన మైకంలో ఉండి గొడవ పడినారు. ఈ గొడవలో నర్సమ్మ తన భర్తను గ్రానైట్ రాళ్లతో కాళ్లపై కొట్టగా అతని కాళ్లు విరగగా అక్కడే ఉన్న కొంత మంది వారిని వారించి విడిపించగా ఆమె అదే రోజు రక్తగాయాలతో ఉన్న తన భర్తను ఇంటికి తీసుకెళ్లి రోకలి బండతో కొట్టి చంపినాను అని ఒప్పుకున్నది. కావున ఈ కేసులో నేరస్తురాలు పాముల నర్సమ్మను అదుపులోకి తీసుకుని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా గణనాథుని ఊరేగింపు..నిమజ్జనం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని లక్ష్మీనారాయణచెరువులో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరుగుతున్నది. విఘ్నేశ్వరస్వామిని ప్రతిష్టించి ఐదు రోజులు కావడంతో ఉత్సవ కమిటీల నిర్వహకులు వివిధ ప్రాంతాల నుంచి గణనాథులను ఇక్కడికి తరలించి చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి చేరుకొని నిమజ్జనం కోసం కల్పించిన ఏర్పాట్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. భారీ విగ్రహాల కోసం అధికారులు క్రేన్‌ను అందుబాటులో ఉంచి నీటిలో విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు సిబ్బందిని నియమించారు. కాగా అంతకు ముందు ఘట్‌కేసర్ బైపాస్ చౌరస్తా సమీపంలోని బిజెపి కార్యాలయంలో వినాయకచవితి రోజున ప్రతిష్టించి ఐదు రోజుల పాటు నిత్యపూజలు అందుకున్న గణనాథున్ని ఘనంగా నిమజ్జనం చేశారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. బిజెపి నాయకులు ఎదులాబాద్ మినిట్యాంక్‌బండ్ వరకు గణపతిబొప్ప మోరియా, జైబోలో గణేశ్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలు చేస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించగా ఎంపిపి ప్రత్యేక వాహనంలో విఘ్నేశ్వరస్వామిని ఊరేగింపుగా తీసుకువెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు బసవ రాజుగౌడ్, రావుల శ్రీకాంత్, శివనాయక్, గుండె నరేశ్, అజయ్‌యాదవ్, బాబు, నరేందర్‌రెడ్డి, అనిల్, రాజశేఖర్‌రెడ్డి, శివసాయి. నరేశ్, వంశీ పాల్గొన్నారు.



వినాయక ఊరేగింపులో పాల్గొన్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## గణపయ్యకు ప్రత్యేక పూజలు



**తలకొండపల్లి సెప్టెంబర్22,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం బదునాపూర్ గ్రామంలోని నేతాజీ యువజన సంఘం,అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోజ్జ గణపయ్యల నిమజ్జనం సందర్భంగా స్వామి వారికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గణేష్ గౌడ్,నాయిని యాదయ్య,గణపతి ,దేవేందర్,ఆంజనేయులు ,మల్లేష్,శివగౌడ్ ,చంద్రయ్య, కుమార్,సాయి, లచ్చిరెడ్డి,వేణు కుమార్,శేఖర్ గౌడ్,యూత్ సభ్యులు,గ్రామస్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో స్వచ్ఛతాహి సేవాపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెత్త నిర్వహణ విధానం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని చెత్త చెదారాన్ని తొలగించాలని, పరిసరాలను శుభ్రం చేసి పరిశు భ్రమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఎంపిపి కొప్పు సుకన్యభాష పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, పంచాయితీ కార్యదర్శి, ఏపీవో, ఉపాధి హామీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్,కెరీర్ గైడెన్స్





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వెల్స్పున్ ఫౌండేషన్ సభ్యులు

**షాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
వెల్స్పున్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ నాలెడ్జ్ వారు షాబాద్ పట్టణంలోని కేజీబీవీ స్కూల్‌లో కెరీర్ కౌన్సిలింగ్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జేపీరావు విలువైన సమాచారం చదువు సంస్కారం, జీవితంలో పాటించాల్సిన విలువలపైన ప్రసంగించారు. విద్యార్థులు ఉత్తమ లక్షణాలు, గుణాలు కలిగి ఉండాలి నిర్భయంగా ఉండాలన్నారు. వెల్స్పున్ ఫౌండేషన్ జీఎం సురేఖ విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి చేసుకోవాలని, పది తర్వాత కోర్సులు, ఉద్యోగాల వివరాలు, లక్ష్యాన్ని సాధించడానికి దృష్టి సారించాలన్నారు.కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బి.భద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో భజరంగ్ యూత్ అన్నదానం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలలో భక్తి భావంతో పాటు సమైక్యతను పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ భజరంగ్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బండారి అనిత నర్సింహ్మాగౌడ్ దంపతల ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ దంపతులు భక్తులకు అన్నం వడ్డించి అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. కాలనీల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విఘ్నేశ్వరస్వామిని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలతో పట్టణమంతా భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు.

### వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శారదా మధుకర్ దంపతులు

**యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**
మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్దలతో జరుగుతున్నాయి. శుక్రవారం శారదా మధుకర్ దంపతులు వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న శారదా మధుకర్ కుటుంబ సభ్యులు

### అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**కడ్తాల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :**
అంగన్‌వాడి టీచర్ల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫల అయిందని డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చానాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడి టీచర్లు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి, బిచ్చనాయక్ మాట్లాడారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు ఆసిఫ్ అలీ, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్, బాబా నాయకులు చేగూరి వెంకటేష్, శబ్బద్దిన్, లక్ష్మయ్య, భానుకిరణ్, రవి, జంగయ్య, రాజేందర్‌గౌడ్, శ్రీకాంత్, విజయ్ రాథోడ్, ఇమ్రాన్, రాజేష్ పాల్గొన్నారు.



అంగన్‌వాడి టీచర్లకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు

**PUBLIC NOTICE**

Notice is hearby given that my client **Smt. Kandi Konda Devaki Kumari** W/o Chandra sekhara Reddy aged 45 years, R/o Malakpet, Hyderabad has entered into an agreement of sale dated 4.8.2023 with Kakani Ramachandra Rao S/o Ramakotayya aged 56 years, R/o Manuguru, Bhadradri kothagudem dt. to purchase the vacant site, bearing plot No.2 Eastern part, admeasuring 241square yards or 201.5 square meters, in survey No.75, situated at Abdullapur Village, Abdullapurmet revenue mandal, under Abdullapur Gram panchayat, Rangareddy dt. Telangana state and bounded by North 25 feet wide road, South Brindavan Nagar Colony, East 25 feet wide road West plot No.2 Western part. My client already paid substantial amount as advance to the lawful owner and possessor i.e my client's vendor Sri. Kakani Ramachandra Rao for the purchase of above said vacant site. My client verified the E.C. it reveals that said vacant site is free from all encumbrances, further my client's vendor either not collected from previous owner or misplaced previous original sale deed vide document No. 12501/1991 SRO, Hyderabad East, executed by GPA Cheruku Balayya to A. Anasuya Devi pertaining to above said vacant site and has not been found till date. Any person who finds the said previous sale deed should intimate to the undersigned & if any person, bank, financial institution having any claim or right in respect of the said vacant site, by way of inheritance, share, sale, mortgage, lease, lien, licence, gift, possession or encumbrance howsoever or other wise or having above previous sale deed document is here by called upon to intimate to the undersigned within fifteen days from the date of publication of this notice of his/her such claim of any with all supporting documents failing which my client proceed further to complete the sale transaction of the above said vacant site by way of registration shall be completed without reference to such claim and the claims, and if any of such person shall be treated as waived & and not binding on my client.

**Kondapally Syam Sunder**
Advocate
High Court, Hyderabad
Plot No.C.19 1St Floor, Opp. Sai Teja Hospital
Huda Colony, Saroornagar, Hyderabad
Cell: 9440350523, 9182317850

## సన్న బువ్వతినుండ్రి...సక్కగా సదువుండ్రి

-పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన సర్పంచ్



ఈదులపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న సర్పంచ్ స్వామి

**నందిగామ సెప్టెంబర్22,ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమ శిక్షణతో చదవి ఉన్నతులుగా ఎదగాలని ఈదుల పల్లి సర్పంచ్ స్వామి సూచించారు.నందిగామ మండలం ఈదుల పల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పాఠశాల తరగతి గదులతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారమున్నందున ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సువర్ణ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో అన్నమయ్య సంకీర్తన కార్యక్రమం



**తలకొండపల్లి సెప్టెంబర్22,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో భవాని మాత ఆలయం వినాయక మండపం ఆవరణలో మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫన సర్టిఫికెట్ డా.దీక్షతుల సుబ్రహ్మణ్యం మహబూబ్‌నగర్ వారి కళా బృందం అన్నమయ్య సంకీర్తన కార్యక్రమం కన్నుల పండుగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై మాట్లాడుతూ....వెల్జాల్ గ్రామం అంటేనే భక్తికి సంస్కృతికి కార్యక్రమాలు ,ఆధ్యాత్మికత చింతన,అందమైన ప్రకృతి ఒడిలో కొండల నడుమ వెలసిన వెల్జాల్ గ్రామం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఈ సనాతన ధర్మం నిలబాడాలని చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ఆనందాన్నిచ్చాయి.అతి త్వరలో శ్రీ వేద్రాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో వరల్డ్ గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ పొందుతున్న డాక్టర్ దీక్షితుల సుబ్రహ్మణ్యం కళాబృందానికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.అనంతరం శ్రీనివాస మూర్తి వచ్చిన అతిథులకు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేదా పండితులు యాదగిరి నరసింహ శాస్త్రి,ఎంపిటిసి అంబాజీ,కూన రవి కుమార్ ,విష్ణు వర్ధన్ ,అజీజ్,వెంకట్ రెడ్డి,మల్లయ్య,పోల చెన్నయ్య,గోపాల కృష్ణ,నరేందర్ గౌడ్,విజయ్ కుమార్,శ్రీనివాసులు,శేఖర్,వినాయక భక్త బృందం సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

**వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ**

తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి,రామస్వామి శీలం,దశరథం, యాదయ్య,మాధవులు,శ్రీను,జంగయ్య,వెంకటయ్య,పెంటయ్య,చంద్రమౌళి,గిరి,శ్రీశైలం,సాయి,సుల్తాన్ నాయకులు, పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నేరవేర్చడం కాంగ్రెస్‌తోనే సాధ్యం



పార్టీ కండువాల కప్పి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ధర్మ్యా తాండ గ్రామ పంచాయితీ నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు చేరారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయారని అన్నారు. రోజు రోజుకు బుటకపు మాటలు చెబుతున్న బీఆర్ఎస్, బీజేపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పెర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డే వెంకట్ రాములు, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు చందునాయక్, హన్మంతు, రాములు, శంకర్, నరేష్, లక్ష్మణ్, సునీల్, రాంచందర్, రమేష్, సంతోష, అనిల్, సునిల్, గౌసియా, లాలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

**ఆమనగల్లు, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినం పురష్కరించుకుని నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వీధి వీధులలో మండపాలు ఏర్పాటు చేసుకుని భక్తులకు గణనాథున్ని భక్తిశ్రద్దలతో కొలుస్తున్నారు. ఉత్సవ నిర్వహకులు మండపాలను చూడముచ్చటగా తీర్చిదిద్దారు. గణనాథుని భక్తిగీతాలతో వీధులన్ని మారుమ్రోగుతున్నాయి. పలు మండపాల వద్ద నిర్వహకులు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం నాటికి గణేశ్ నవరాత్రి ఉత్సవాలు 5వరోజుకు చేరుకున్నాయి. కాగా వెంకటేశ్వరకాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద ప్రతి ఏడాదిలాగే ఈఏడాది కూడా బావండ్ల సునీత ఆధ్వర్యంలో భర్త శివశంకర్ జ్ఞాపకార్థం భారీ ఎత్తున అన్నదానం చేశారు. కుమారుడు బావండ్ల తరుణ్, బావండ్ల అనూషలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు గణనాథునికి ప్రత్యేక పూజలు, సత్యనారాయణస్వామి వ్రతాన్ని భక్తిశ్రద్దలతో గావించారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు బావండ్ల గీతశ్రీనివాస్, బావండ్ల పాండయ్య, గుర్రం మంగమ్మ, గుర్రం సురేష్, గుర్రం రాజు, గుర్రం సుధీప్‌కుమార్, గుర్రం కార్తిక్, మస్న శ్రీనివాస్, గోజే కిరణ్, పల్లెర్ల కాశీనాథ్, సిరందాసు జగదీశ్వర్, సిరందాసు నాగేష్ తదితరులు ఉన్నారు.



వెంకటేశ్వరనగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న గుర్రం సునీత, తరుణ్

# లేబర్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-జన్ సహస్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్



సంస్థ టోల్ ఫ్రీ నంబరును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి

**కుల్కచర్ల సెప్టెంబర్22,ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ద్వార అందిం,ఏ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జన్ సహస్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్.సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్ అన్నారు.వ్రుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి ఆవరణలో నిర్వమించిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కార్డు పొందిన కార్మికులకు ఎన్ఎసి వారిచే 15 రోజుల లేబర్ విక్షణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఒక్కొక్క కార్మికునికి రోజుకు 300 రూపాయల చొప్పున 15రోజులకు గాను స్టైఫండ్ ఇచ్చి సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు.లేబర్ కార్డు పొందిన వారి కుటుంబీకుల (బార్య లేదా కూతురు)కు 90 రోజుల కుట్టు మిషన్ శిక్షణ ఉంటుందని శిక్షణ అనంతరం కుట్టుమిషన్ ఉచితంగా అందజేస్తారని తెలిపారు.అలాంటి లేబర్ కార్డులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.18001201121 1 కార్మికుల టోల్‌ఫ్రీ నంబరుపై అవగాన కల్పించారు.

**లేబర్ కార్డులను కార్మికులు ప్రతి ఒక్కరూ పొందాలి : సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి**

గ్రామంలో భవన నిర్మాణ కార్మికులను గుర్తించి కార్డులను అందజేసి వాటి నుండి లభించే పథకాలను వివరించడం అభినందనీయమని సర్పంచ్ సౌమ్య నిర్వహకులను అభినందించారు.కార్మికులు న్యాక్ వారు అందించే శిక్షణ తరగతులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్ గ్రామ పంచాయతి సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీడి తండాలో...గులాభీ గుభాళింపు

-కారెక్కిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరి జై కొడుతున్న ముడావత్ గబ్రు నాయక్

**నందిగామ సెప్టెంబర్22,ప్రభాతవార్త :** మా తండాలో మా రాజ్యం ఎన్నో ఎళ్ల నాటి గిరిజనుల కలను సాకారం చేసిన సిఎం కెసిఆర్‌ను దేవుడిలా కొలుస్తూ ఎల్లవేళలా నియోజకవర్గం అభివృద్ధిని ఆకాంక్షించే ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ వైపు అడుగులు వేస్తున్నారు.నందిగామ మండలంలో కొత్తగా గ్రామపంచాయతీగా అవతరించిన చాకలిధని గుట్ట తండా గిరిజనులు ఆమాంతం బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీ సినియర్ నేతలు,కార్యకర్తలో ఫుల్ జోష్ వచ్చినట్లయింది.సిడి తండా గ్రామపంచాయతీ పరిధిలో చాకలిధనిగుట్ట తండా, తాటి గడ్డ తండా,ధన్‌సింగ్ తండా,వంపుతాండ,అయ్యపుకాలనీలో కొంత భాగం ఈ హామ్లేట్లలో సుమారు 1200 వందలపైగా ఓటర్లు ఉన్నారు.కొత్తగా ఏర్పడిన తండా అభివృద్ధికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భారీ నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించడంతో పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఉన్న వార్డు మెంబర్లు,సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో సిడి తండా గ్రామపంచాయతీ పూర్తిగా గులాభీమయమై వన్‌సైడ్ అయి చరిత్ర సృష్టించింది.యువ నాయకుడు ముడావత్ గబ్రు నాయక్ ఆధ్వర్యంలో నల్గురు వార్డు మెంబర్లుతో పాటు భారీ సంఖ్యలో జన సమీకరణ చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే సమక్షంలో గులాభీ కండావా వేసుకున్నారు.అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ అందరికి అందుబాటులో ఉంటు సేవలందిస్తున్న అంజయ్య యాదవ్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించి తీరుతామని శపథం చేస్తున్నారు.అభివృద్ధిని కాంక్షించే అంజయ్య యాదవ్‌ను గెలిపిస్తే మంత్రి ఖావడం ఖాయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముడావత్ తులసిరాం దీమా వ్యక్తం చేస్తున్నారు.

## కల్వ సుజాత కాంగ్రెస్ టికెట్ ఆశించడం హాస్యాస్పదం

-జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి

**పెద్దేముల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తాండూరు ప్రజలకు ఏనాడు అందుబాటులో ఉండని కల్వ సుజాత కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటిచేస్తానని చెప్పడం హస్యస్పదమని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, వైస్ యంపిపి మధులత విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయించకుండానే తాను ఎమ్మెల్యేగా పోటిచేస్తాననడం తగదని అన్నారు. ప్రత్యర్ధి పార్టీలను ఢీ కొనే సత్తా ఎవరికి ఉందో సర్వేలు ఏం చెబుతున్నాయి అని పరిశీలించాకే కాంగ్రెస్‌పార్టీ సమర్థుడిని రంగంలోకి దించుతుందని అన్నారు. ఎవరికి వారు తాను ఎమ్మెల్యేగా పోటిచేస్తానని చెప్పడం మానుకొని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. కష్టకాలంలో పార్టీకి నెట్టుకు వచ్చిన రమేష్ మహరాజ్ టికెట్ రేసులో ఉన్నారని, అయినా పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉంటారని చెప్పారు.మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తాండూరులో ఎవరు అభ్యర్థిగా ఉన్నా పార్టీ ఇంచార్జ్‌గా పనిచేస్తానని, తప్ప తాను పోటి చేస్తానని చెప్పలేదని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్22,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో దుద్యాల్ మండలం సంగ్రా కుంటతాండ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన 20మంది కాంగ్రేస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు.బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కార్యకర్తలను కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధిసంక్షేమ పథకాల అమలు పట్ల సంతృప్తి చెంది పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చాంద్‌పాషా,సర్పంచ్ రాజునాయక్,వెంకట్‌నాయక్,రమేష్ నాయక్,రాజునాయక్,హన్మంతునాయక్,మోత్యానాయక్,లోక్యానాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎస్ పరీక్ష పత్రాలు అందజేత

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్22,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల విద్యా వనరుల కేంద్రం అవరణలో ఎన్ఎంఎస్ పరీక్ష పత్రాలను ఉన్నత పాఠశాల జీఎచ్ఎం హరిలాల్ అందించారు.గత 21 రోజులుగా ధర్నాలో పాల్గొన్న సమగ్రశిక్ష ఉద్యోగులు శుక్రవారం విధులకు హాజరుకావడం జరిగింది.ఈ కార్యక్రమంలో లోతుకుంటతాండ షశిధర్,బొంరాస్‌పేట్ కాశీపతి,టెకుల గడ్డతాండ శ్రీధర్,దుప్‌చర్ల రఘునందన్,జూనియర్ అసిస్టెంట్ రాహుల్, సీసీఓ గౌస్,సిఆర్‌పి సోప్ల తదితరులు పాల్గొన్నారు.

## చౌడపూర్‌లో మీసేవ కొరకు దరఖాస్తులు చేసుకొండి

**చౌడాపూర్ సెప్టెంబర్22 ,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల కేంద్రంలో కొత్తగా అదనపు మీసేవ కేంద్రం కొరకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఏర్పడిన చౌడాపూర్ మండలంలో అదనపు మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయుటకు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులను ప్రారంభించారు.ఏదైనా డిగ్రీ విద్యార్హతతో పాటు, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి స్థానికులై ఉండాలని తెలిపారు.ఆసక్తిగలవారు ఈనెల 30వ తేది సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తులను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు.

## కలెక్టరేట్‌లో వినాయక నిమజ్జన సంబురాలు

- రూ.2.22 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ..



వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర శాఖల అధికారులు

**వికారాబాద్,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినాయక సంబురాలు మిన్నంటాయి. శుక్రవారం వినాయ నిమజ్జనాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్‌లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్‌లు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి కోసం ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, విఘ్నేశ్వరుడి చల్లని దీవెనలతో ముందుకు సాగాలని అన్నారు. ఉద్యోగులందరూ అన్నీ పండుగలను కలిసి చేసుకోవడం సంతోషదాయకమన్నారు. అందరూ ఉద్యోగులు కలిసికట్టుగా ఉన్నట్లుగా సంకేతం శుభ పరిణామమని కలెక్టర్ అభివర్ణించారు. ఐదు రోజులపాటు ఘనంగా పూజ నిర్వహించడంతోపాటు అన్నదాన కార్యక్రమం ద్వారా సిబ్బందికే కాకుండా కార్యాలయానికి విచ్చేసిన ప్రజలందరికీ భోజనాన్ని సమకూర్చడం భినందనీయమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించిన వారికి గణనాథుని చల్లని దీవెనలతో పాటు, శుభాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని గణపయ్యను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా రెవె న్యూ సిబ్బంది వి.అరుణ్ కుమార్ రూ.2.22 లక్షలకు లడ్డును కైవసం చేసుకున్నారు. మరో లడ్డూని రూ.2.20 లక్షలకు ఎం.శ్రీనివాస్‌లు వేలం పాటలో లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. పరిశ్రమ శాఖకి చెందిన రమేష్ 44,444 రూపాయలకు కలశాన్ని కైవసం చేసుకున్నారు. వేలంలో పాల్గొని ప్రసాదం పొందిన వారికి, అదేవిధంగా నిమజ్జనాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద మొత్తంలో పాల్గొని భాజా, బజంత్రీలు, మారుమ్రోగే డీజే పాటల మధ్య నృత్యాలతో వెళ్లి కలెక్టరేట్ ఆవరణలోని నీటి కుంటలో వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ కోటాజి, డిఇఓ రేణుకాదేవి, డివైఎస్ఓ హ ఎమంతరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ అలివేలుమంగ, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డీఎస్సీడివో మల్లేశం, ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారి చక్రపాణి, మత్స్య శాఖ అధికారి చరితారెడ్డి, మెప్మా పీడీ రవికుమార్ పాల్గొన్నారు.

## వినాయక మండపం దగ్గర అన్నదానం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న యువకుల

**బొంరాస్‌పేట్.సెప్టెంబర్22,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో అంజనేయ స్వామీ ఆలయంలోని వినాయక మండపం దగ్గర నీరటి ఆలం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.అన్నదాన కార్యక్రమంలో గ్రామప్రజలు,యువకులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదలు స్వీకరించారు.ప్రతి ఒక్కరు దేవుడి భక్తిని కల్గి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావలి నారాయణ,బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్,రవీందర్‌రెడ్డి,గ్రామప్రజలు,యువకులు,చిన్నారులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలి**

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్22,ప్రభాతవార్త :** అంగన్‌వాడి ఉద్యోగులు గత 12రోజుల నుండి ప్రభుత్వం తమ డిమాండ్ల పరిష్కరం కోసం తాండూర్ రెవెన్యూ డివిజన్,మండల పరిధిలోని తహసీల్దార్ కార్యలయ అవరణలో నిరసన కార్యక్రమంలో యూటీఎఫ్ మండల నాయకులు గౌరారం గోపాల్ వారికి మద్దతు తెలిపారు.ప్రభుత్వం అంగన్‌వాడి టీచర్లకు ఉద్యోగభద్రతతోపాటు వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. వారి సమస్యల పరిష్కరం అయ్యేవరకు వెన్నంటూ ఉంటమని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేందర్‌గౌడ్, నర్సిములు ,నారాయణగౌడ్,గూడుమియా పాల్గొన్నారు..

**మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం**

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్22,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు బల్ల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యం కారణంగా ఇటివలమృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న 10వ తరగతి మిత్రులు తమ వంతు సహాయంగా అయన కుటుంబసభ్యులకు 21 వేల 5వందల రూపాయాల సహయంను అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి తిరుపతయ్య,రాజేష్‌రెడ్డి,కిషన్‌నాయక్,అనంతరాములు,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనం మంజూరు చేయాలని వినతి



**తలకొండపల్లి సెప్టెంబర్22,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మహిళ సంఘ సమావేశ భవనమును మంజూరు చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కలిసి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సుమారుగా 35 పొదుపు సంఘాలలో దాదాపుగా 500పై చిలుకు మహిళలు సంఘాల ద్వారా లబ్ధి పొందుతున్నారు.అటువంటి రాంపూర్ గ్రామంలో మహిళా సంఘాలు సమావేశం ఏర్పాటు చేసుకొని చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి భవనానికి అతి తొందరగా మంజూరును ఇప్పించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,సర్పంచ్ దశరథ్ నాయక్,నాయకులు శేఖర్,రమేష్,శ్రీకాంత్,కృష్ణ,కిరణ్,పాల్గొన్నారు.

## ఫొటో ఎక్స్పో ప్రచార పోస్టర్ విడుదల



ఆమనగల్లులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫోటోగ్రాఫర్స్

**ఆమనగల్లు, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని ఎల్‌బి నగర్ ప్రాంతంలో ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6 నుండి 8వరకు ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు ఫోటో గ్రాఫర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు కాడిగ సత్యం తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పో కార్యక్రమాలు ఉండనున్నట్లు ఆయన వివరించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయ పరిసర ప్రాంతం వద్ద ఫోటోఎక్స్పో కార్యక్రమ ప్రచార వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు లింగంగౌడ్ ప్రధాన కార్యదర్శి పేరేపల్లి శేఖర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై స్థానిక అసోషియేషన్ స భ్యులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జావేద్, కోశాధికారి యం. వెంకటేష్, దుద్దు శ్రీశైలం, అలీమ్, యాదగిరి, శ్రీకాం త్, బిక్కు, జబ్బార్, శ్రీశైలం, శివకాలే, ప్రశాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్ ఉన్నారు.







## ఆమనగల్లులో పర్యటించిన జిల్లా వ్యవసాయధికారిణి



పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న డిఏఓ గీత

ఆమనగల్లు, సెప్టెంబర్22, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలంలో శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారిణి గీత పర్యటించారు. స్థానిక ఏఓ అరుణకుమారితో కలిసి పంటలను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో పర్యటించి వరి, పత్తి, మొక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించారు. పంటలలో చీడ పురుగు, రసం పీల్చే పురుగుల బెడద సమస్యను గుర్తించారు. రైతులతో మాట్లాడి వాటి నివారణకు చేయవలసిన పిచకారిపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ మీనాక్షి, రైతులు నారమోని మల్లమ్మ, నారమోని మల్లయ్య, ఎండవల్లి జగన్మోహన్‌రెడ్డి, నారమోని చిన్న మల్లయ్య, రాజేశ్, జటావత్ శంకర్, నారమోని జంగయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



చౌడపూర్ సెప్టెంబర్22,ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని మండల పరిధిలోని పుర్సంపల్లి ,అడవి వెంకటాపూర్ గ్రామాల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు, ఎంపిటిసి క్షత్రియ నాయక్, రవి, అంజి నాయక్, రాములు, రవి నాయక్, పుర్షంపల్లి, అడవి వెంకటాపూర్ గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు



అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయినందుకు శాలువా కప్పి అభినందనలు తెలిపిన సర్పంచ్ వై. కావేరి.

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాపోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడంతో శుక్రవారం గ్రామ సర్పంచ్ వై. కావేరి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్‌కె. షబానా, ఆర్. మేఘన, బి. నాగదుర్గ, జి. రవి నాయక్, ఎస్‌కె. పాషా ఎంపిక జిల్లా స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక అయ్యినట్లు తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను సర్పంచ్ వై. కావేరి పాఠశాలకు వెళ్లి వారికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ప్రధానోపాధ్యాయుడు రవి, గ్రామ నాయకుడు వై. మఛ్చేందర్ రెడ్డి తదితరులున్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

-రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ్రప్రద్ పటేల్



మంబాపూర్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న శుభప్రద్ పటేల్

పెద్దేముల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభ్రప్రద్ పటేల్ ఆకాంక్షించారు. శుక్రవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుభ్రప్రద్ పటేల్ మాట్లాడుతూ గణనాథుడి కరుణ కటాక్షాలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లపాపలతో ప్రజలు సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్వ రాజు, కుర్వ శేఖర్, గొబ్బురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూజలు అందుకుంటున్న 13వ వార్డు గణపతి

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో బాబా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపంలో గణపతి భక్తులతో పూజలందుకుంటున్నారు. శుక్రవారం నాడు మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మన్ వెంకట్‌రాం రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యూత్ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, ఏజాస్, యూత్ సభ్యులు సాయి కిషోర్ గౌడ్, నయీమ్, ఇద్రిస్, శ్రీకాంత్, మిట్టు, తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డులో బాబా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులతో పూజలు అందుకుంటున్న గణపతి

# చట్ట సభల్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణప్రసాద్



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు

వికారాబాద్,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: దేశంలోని బీసీలు దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంఘాల ముఖ్య నాయకులు విన్నతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళల రిజర్వేషన్ బిల్లు అమలు కావడాన్ని స్వాగతిస్తున్నామని, దాంతో పాటు బీసీ బిల్లు సైతం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 50శాతం ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. మహిళ రిజర్వేషన్లలో బీసీ లకు సబ్ కోటా కింద రిజర్వేషన్లు కల్పించాలని ఆయన తెలిపారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తప్పక బీసీ బిల్లు పెట్టేందుకు బీసీ కులాలు ఒత్తిడి చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో బీసీలకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వాపోయారు. టీఎస్ఈడబ్ల్యూ ఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్ మాటాడుతూ... ఏ పార్టీలో ఉన్నా సరే బీసీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేస్తే వారికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు అత్యధికంగా ఉన్న బీసీలను విస్మరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకులకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చేలా బీసీ నాయకులు ఆయా పార్టీల అధినేతలపై వత్తిడి తీసుకురావాల్సి అవసరం ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్ మాట్లాడుతూ, నాటి నుంచి నేటి వరకు ఆయా పార్టీల అధినేతలు బీసీలను పావుల్లా వాడుకుంటున్నారని, తాను గతంలో వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి జైళ్ళకు సైతం వెళ్ళివచ్చామని, అలాంటి తమకు నేటికి ఒక్క గుర్తింపు సైతం లభించలేదని అన్నారు. ఏ పార్టీలోనైనా ఎన్నికల సమయంలోనే బీసీ నాయకులను ముందుకు వేసి ఓట్లు వేయించుకుంటున్నారని, ఎన్నికల అనంతరం కనీసం వారిని పలుకరించే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు జెండాలు మోయడం కాదు..తాము కూడా కుర్చీ ఎక్కాలని భావిస్తున్నామని, ఈ విధంగా ప్రతి బీసీ నాయకుడు గొప్పగా ఆలోచించి ఆయా పార్టీలలో పదవులు చేపట్టేలా కృషి చేయాలన్నారు. బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే ఏ పార్టీకి టిక్కెట్ల కోసం బిచ్చం అడుగుడు అవసరం లేదని, బీసీ బిల్లు ఆమోదం అయితే రిజర్వేషన్ ప్రకారం బీసీలకు సైతం టిక్కెట్లు లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పంధించి వెంటనే బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సింలు, బీసీ సంఘం నాయకులు మధుకర్, లక్ష్మణ్, ఆవుటి రాజశేఖర్, రాజ్‌కుమార్, గంగులు, గోపాల్, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు టికెట్టు రమేష్ మహరాజ్ లేదా కేఎల్ఆర్‌కు ఇవ్వాలి

-తాండూరు ప్రజలను మోసం చేయడానికి ఇద్దరు ఒక్కటయ్యారు

-డాక్టర్ సంపత్ బిఆర్ఎస్‌లో ఉండి కాంగ్రెస్ టికెట్ ఆశించడం సిగ్గుచేటు

-టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్



నూతన గ్రామ, బూత్ కమిటి సభ్యులతో ధారాసింగ్

పెద్దేముల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీ తాండూరు అసెంబ్లి టికెట్టు రమేష్ మహరాజ్‌కు లేదా కేఎల్ఆర్ (కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి)కి ఇవ్వాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, జడ్‌పిటిసి ధారాసింగ్ డిమాండ్ చేశారు. వీరిరువురికి కాకుండా ఇంకెవరికి ఇచ్చిన తాండూరులో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి తారుమారవుతుందని జోస్యం చెప్పారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ సమావేశం నిర్వహించి గ్రామ కమీటిలను, బూత్ కమీటీలను నియమించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ తాండూరులో కాంగ్రెస్‌పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. మంత్రి, ఎమ్మెల్యే వారి పంతాలకు పోయి తాండూరు అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆరోపించారు. ప్రస్తుతం ఎన్నికలు వచ్చె సరికి తామిద్దరము ఒక్కటయ్యామంటే ప్రజలు నమ్మె స్థితిలో లేరని అన్నారు. తాండూరు ప్రజలను మోసం చేయడానికి వారిద్దరు ఒక్కటయ్యారని విమర్శించారు. రమేష్ మహరాజ్ అమ్ముడు పోయాడని పదే పదే చెబుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి బిఆర్ఎస్‌కు రూ.30 కోట్లకు అమ్ముడు పోలేదా అని ప్రశ్నించారు. తాండూరు ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, పార్టీకి ఓటు వేయడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. రమేష్ మహరాజ్‌కు లేదా కేఎల్ఆర్‌కు టికెట్ ఇవ్వాలని, వీరికి కాకుండా డిసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డికి ఇస్తే బిఆర్ఎస్‌కే మేలు చేసిన వారవుతారని అన్నారు. డాక్టర్ సంపత్ కుమార్ బిఆర్ఎస్‌లో ఉండి కాంగ్రెస్ టికెట్ ఆశించడం సిగ్గుచేటని విమర్శించారు. పార్టీ గెలుపుకోసం ప్రతిఒక్కరు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, బీసీ సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్, తట్టెపల్లి యంపిటిసి శంకర్, మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, సీనియర్ నాయకులు న్యాయవాది ఎల్లారెడ్డి, డివై నర్సిములు, ఆనందచారీ, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : డిసిపి జగదీశ్వర్‌రెడ్డి




దొంతాన్‌పల్లిలోని ఐసిఎఫ్ఏఐ యూనివర్శిటీలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న రాజేంద్రనగర్ డిసిపి ఆర్.జగదీశ్వర్‌రెడ్డి

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాజేంద్రనగర్ డిసిపి ఆర్.జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. దూమపానం, మద్యపానం కన్నా మాదక ద్రవ్యాల వినియోగం చాలా ప్రమాదకరమని తెలిపారు. దొంతాన్‌పల్లిలోని ఐసిఎఫ్ఏఐ యూనివర్శిటీలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలుపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిసిపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగించడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం ఒక ప్రమాదకరమైన వ్యసనమని తెలిపారు. వీటికి అలవాటుపడిన చాలా మంది యువత చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని తెలిపారు. డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, సరఫరా చేసినా, కలిగి ఉన్నా నేరమని, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఎఫ్ఏఐ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎల్ఎస్ గణేష్, యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విజయలక్ష్మి, రాజేంద్రనగర్ అదనపు డిసిపి ఎస్.రష్మి పెరుమాళ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్‌పిలు డి.సునీతరెడ్డి, జి,చక్రవర్తి, డిఎస్‌పిలు కె.నర్సింగరావు, టి.శివనాయుడు, సి.హరిశ్చంద్రారెడ్డి, నార్సింగ్ ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ, మోకిలా పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.నరేష్, ఎస్ఐ కోటేశ్వరరావు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఏ.నాగరాజు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీస్ అందజేసిన ఆశా వర్కర్లు



మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీస్ అందజేస్తున్న ఆశా వర్కర్లు

యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ఈ నెల 25వ తేదీ నుండి జరిగే ఆశా వర్కర్ల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లు మండల వైద్యాధికారి ప్రియాంక, డిప్యూటీ తహసీల్దార్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి. బ్రహ్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఎస్. చందునాయక్‌లు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, టిబి, స్కూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదని, టిబి, లె ప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ. 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లయ్ చేయాలని, ప్రసూతి సెలవులపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. 25వ తేదీ వరకు ప్రభుత్వం స్పందించి యూనియన్ నాయకులతో చర్చించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో 25వ తేదీ నుండి నిరవధిక సమ్మె నిర్వహించి ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ముక్తాభాయ్, శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష జంగమ్మ, మమత, బాలమ్మ, సువర్ణ, నర్సమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమాదేవి, మంజుల, స్వరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేహి, బాలమణి, శోభారాణి, గిరిజ, సువర్ణరాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న కళాకారుల బృందం సభ్యులు

యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించింది. కళాకారుల బృందంతో ఆట పాటలతో బ్యాంకు కల్పిస్తున్న సదుపాయాలను గురించి వివరించారు. వివిధ రకాల లోన్లు, డిపాజిట్లు, వడ్డీ, భీమా తదితర పథకాలను గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు కల్పిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, కళాకారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా బిఎన్ఆర్ ట్రస్టు

యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు నాగేష్ చారి – లావణ్యల కుమార్తె పూర్ణిమ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో తల్లిదండ్రులు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పూర్ణిమ అనారోగ్యంతో భాదపడుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించడంతో పాటు వారి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్, గ్రామ కారోబార్ నూకం మహేందర్, సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేస్తున్న బిజెపిని బొందపెడతాం

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మ మాదిగ



ఎమ్మార్పీఎస్ నాయకుడు నర్సింహా, తదితరులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేస్తున్న బీజేపీ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొందపెడతామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని చేపట్టడంతో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని ముట్టడి కార్యాక్రమాన్ని చేపట్టారు. దీంతోరు పోలీసులు పోలీసులు అడ్డుకునే ప్రయత్నంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం పోలీసులు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘం నాయకులను అరెస్టులు చేసి అదిబట్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మమాదిగ మాట్లాడుతూ... బీజేపీ పార్టీ 30 ఏళ్లుగా మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చాక వర్గీకరణ బిల్లును విస్మరించిందని, ఆ పార్టీ నమ్మక ద్రోహానికి, నయవంచనకు మారుపేరుగా నిలిచిందని ఆయన మండి పడ్డారు. కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం 30 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోవడం బాధకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును వెంటనే చేపట్టకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీని భూస్థాపితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా రావుగళ్ల బాబుమాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని బానుప్రసాద్, ఎంఎస్సీ సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జీ కొమ్ము మహేష్‌మాదిగ, శంకర్‌రావు మాదిగ, బత్తిని సుధాకర్ మాదిగ, కిరణ్‌పూలే మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు జిల్లా కడిగాళ్ల ప్రవీణ్‌మాదిగ, పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన దీప మల్లేష్



అన్నదానం చేస్తున్న దీపా మల్లేష్

శంషాబాద్ సెప్టెంబర్22,ప్రభాతవార్త : ఉటుపల్లి వెంకటేశ్వర కాలనీలోని బంగారు మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలతో పాటు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు దీపా మల్లేష్ పుట్టిన రోజు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుడితోపాటు బంగారం మైసమ్మ ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరమోని మల్లేష్ ముదిరాజ్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, ఉట్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ కృష్ణ కుమార్, కిరణ్ ,నరసింహ చారి, వరుణ్ సాయి, గద్దె వెంకటేష్, కిషన్ నాయక్, లడ్డు ,పదమ్మ, లావణ్య, మంజుల, బిల్డర్ శీను, నీరటి శ్రీనివాస్ ,సుధాకర్ ,జగదీష్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



మైసిగండిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ

కడ్తాల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : కడ్తాల్ మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో గణపతి పూజలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్, యూత్ సభ్యులు వినోద్, ఆర్కెనాయక్, ప్రేమ్‌నాయక్, రాజారాం, రవి, బిచ్చా, శర్మ సాయి, గణేష్ పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి 50 సంచుల సిమెంట్ అందజేత



ఎం.డి.ఇబ్రహీంకు రసీద్‌ను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.

షాద్‌నగర్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల పరిధి గల నిర్ధవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా 50 సంచుల సిమెంట్‌ను గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు గురువారం షాద్‌నగర్‌లోని ఆయన స్వగృహంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు డబ్బులను అందజేసి రసీద్ స్వీకరించారు. ఈసందర్భంగా ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... పుట్టిన ఊరికి ఏద్దైనా చేయడానికి తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని, గ్రామంలో నిర్మించే ఎల్లమ్మ దేవాలయానికి తన వంతుగా సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని, గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. అనందరం గ్రామస్థులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం.డి.ఇబ్రహీంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బోడరాజు పై బీఎస్పీ పోలీసులకు ఫిర్యాదు



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఎస్పీ నాయకులు

కొందుర్గు, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) : బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాక్యాలు చేసిన బోడ రాజుపై మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు దుర్గని శ్రీను అధ్వర్యంలో శుక్రవారం కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి దీటుగా బీఎప్పీ పార్టీ బలపడుతుండటంతో కాంగ్రెస్ పార్టీలో ఏమి చేయాలో తోచక బోడరాజు లాంటి చెంచాలను వాడుకొని మా రాష్ట్ర అధ్యక్షునిపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఇకనైనా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బోడ రాజు చేత కాంగ్రెస్ పార్టీ క్షేమాపణ చెప్పించకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తోండపల్లి దర్శన్, రాజేష్‌చాహాన్, గోర్లకాడి శ్రీనివాస్, శ్రీనివాస్ రాథోడ్, ఉదయకృష్ణ, యాదగిరి, రామకృష్ణ, ఆనంద్, రాజు, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా మంజుల

యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: యాచారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మండల పరిధిలోని తాటిపర్తి గ్రామానికి చెందిన మోతేకాని మంజుల, ఉపాధ్యక్షురాలిగా తక్కలపల్లి గ్రామానికి చెందిన నందినిలను నియమించడంతో శుక్రవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి వారికి తొర్రూరులోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియామక ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో పనిచేసే వారికి పార్టీలో పదవులు వస్తాయని, కష్టపడి పనిచేసే కార్యకర్తలందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, మండల వైస్ ఎంపిపి కొడవటికంటి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నరసింహ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అమృతసాగర్, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుబ్బురు మల్లిక, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారం వెంకటరెడ్డి, ఎంపిటిసి కొర్ర అరవింద్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడె ంట్ మోటే శ్రీశైలం, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్, తాడిపర్తి సర్పంచ్ దూసా రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బినమోని యాదగిరి, ఉపా ధ్యక్షుడు పాండు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



నియామక పత్రాలను అందజేస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి